ప్రజాశక్తి

శుక్రవారం 14 నవంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

గంజాయి కట్టడికి నిఘా

- చెడునడత కలిగిన వ్యక్తులు నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్
- రోడ్డు ప్రమాదాలను కట్టడికి పటిష్ట చర్యలు
- ఎస్పీ ఉమామహేశ్వర్

మాట్లాడుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిధిలో ఎక్కడా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలోని సమావేశ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఎస్పీ నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు సంబంధించిన పిటిషన్‌ల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, విచారణ దశలో ఉన్న తీవ్రమైన నేరాలు, ఆస్తి సంబంధిత కేసులు, పోక్సో కేసులు, మహిళా సంబంధిత కేసులు, గంజాయి సంబంధిత కేసులు, పీడీ చట్టం అమలు, పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూ, సమన్లు, విచారణ దశలో ఉన్న కేసుల పురోగతి, రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలు, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కౌన్సిలింగ్, డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, తీరప్రాంత భద్రత, పర్యాటకుల రక్షణకు తీసుకుంటున్న చర్యల తదితర అంశాల గురించి సమీక్షించారు. పోలీస్ శాఖ పరిధిలో పరిష్కరించడానికి సాధ్యం కాని అర్జీలకు సంబంధించి ఎవరిని సంప్రదించాలో వారికి స్పష్టంగా తెలపాలని సూచించారు. రేషన్ అక్రమ రవాణా, కోడిపందాలు, పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక చట్టవ్యతిరేక ▶ 2లో

సంక్షేమం లేని హాస్టళ్లు..

ఎస్సీ కాలేజీ హాస్టల్ భవనంలో తాళాలు వేసి ఉన్న టాయ్‌లెట్స్

- 50 ఏళ్లుగా ప్రైవేట్ భవనాలే దిక్కు..
- జిల్లాలో సుమారు 50 శాతం ప్రైవేటువే..
- నివాసయోగ్యం కాని భవనాల్లో వసతిగృహాల నిర్వహణ...
- వర్షం వస్తే గదులన్నీ మునకే..
- కంపు కొడుతున్న టాయిలెట్లు..
- సంక్షేమం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీవ్రంగా వివక్షత చూపుతుందన డానికి ఆయా తరగతుల విద్యార్థులకు ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ అద్దం పడుతోంది. హాస్టళ్ళ నిర్వహణ, వసతులు తదితర అంశాలపై ఒంగోలు నగరంలో 'ప్రజాశక్తి' చేసిన పరిశీలనలో అనేక సమస్యలు వెలుగుచూశాయి.

ఒంగోలులో రెండు ఎస్‌టి సంక్షేమ హాస్టళ్లు, నాలుగు బిసి సంక్షేమ హాస్టళ్లు, 10 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు, ఒక విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ హాస్టల్, ఒక బధిరుల రెసిడెన్షియల్ పాఠశాల ఉన్నాయి. జిల్లా కేంద్రంలో అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా జడ్జిల తనిఖీలు కూడా నిత్యం జరుగుతుంటాయి. అయినప్పటికీ ఒకటి, రెండు హాస్టళ్లు మినహా అన్నింటా సమస్యల వెల్లువే.. జిల్లా కేంద్రంలోనే హాస్టళ్ళ నిర్వహణ ఇంత దారుణంగా ఉంటే.. ఇతర ప్రాంతాల్లో హాస్టళ్ళ స్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. నిబంధనల ప్రకారం ఏ ఒక్క హాస్టల్‌లో కూడా 1:7 లేదా 1:8 నిష్పత్తిలో ఉండాల్సిన బాత్ రూమ్స్, ▶ 3లో

ఇటీవల వర్షపు నీరు పడకుండా బకెట్లు అడ్డుగా పెట్టిన బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థులు

విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా.?

నీటిలో ఫ్లోరైడ్ గురించి పరీక్ష ద్వారా విద్యార్థులకు వివరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

- ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వీడాలి
- హెచ్‌ఎం, అధికారులపై కలెక్టర్ రాజాబాబు ఆగ్రహం

ప్రజాశక్తి-కనిగిరి

'ఫ్లోరైడ్ ప్రభావం ఎక్కువగా ఉన్న బోర్ వాటర్‌ను విద్యార్థులతో ఎలా తాగిస్తున్నారు.? విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారా.?' అంటూ కలెక్టర్ రాజాబాబుచ జడ్పీ పాఠశాల హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనిగిరి మండలం బడుగులేరు, కోటేశ్వరపురం, కమ్మువారిపల్లి, దిరిశవంచ గ్రామాలలో గురువారం కలెక్టర్ పి.రాజాబాబు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి పర్యటించారు. తొలుత ఇటీవల 9 మంది విద్యార్థులు కామెర్ల వ్యాధి బారిన పడిన బడుగులేరును సందర్శించారు. నీరు కలుషితమైన బోర్‌ను పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడారు. నివేదికలను పరిశీలించారు. వ్యాధుల బారిన పడ్డ విద్యార్థుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా బహిరంగ మలవిసర్జన చేయవద్దని, అది అన్ని వ్యాధులకు మూల కారణమని ప్రజలకు వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, క్లోరినేషన్, తాగునీటి పరీక్షలను పరిశీలించారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని ఎంపీడీవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల అంకితభావం లేకపోతే సస్పెండ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. బడుగులేరు జడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనం బాగోలేదని ఫిర్యాదులు రావడంతో విచారించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులను మార్చి కొత్తవారిని నియమించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఆ పాఠశాల ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు పౌష్టికాహార లోపంతో ఉన్నట్లు గుర్తించిన ఆయన ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ అధికారులపై మండిపడ్డారు. రికార్డులు కూడా సక్రమంగా మెయింటైన్ చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కోటేశ్వరపురంలో రూ.13 లక్షలతో ఓవర్ హెడ్ తాగునీటి సరఫరా ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ ▶ 2లో

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే ఉగ్ర

నియోజకవర్గాల అభివృద్ధి కోసం

విజన్ యాక్షన్‌ప్లాన్ యూనిట్లు

కలెక్టర్ వినోద్‌కుమార్

యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్‌ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బాపట్ల నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల అభివద్ధి కోసం నియోజకవర్గ కేంద్రాలలో శాసన సభ్యులకు కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయా లలో శాసనస భ్యులు అధికారులతో సమావేశాలు నిర్వ హించుకోవచ్చునని ఆయన అన్నారు. అలాగే ప్రజా సమస్యలపై ప్రజలను కలుసుకొని మాట్లాడు కోవడానికి వారి సమస్యలు పరిష్కరించడానికి మంచి వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం మంచి వాతావరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం మోడల్ కార్యాలయంగా ఉందన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించుకోవడానికి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. నియోజకవర్గ కేంద్రాలలో శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ ▶ 2లో

విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా.?

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. తమ గ్రామంలో పాఠశాల లేదని, రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతారని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం కమ్మవారిపల్లి గ్రామంలో పర్యటించి ఫ్లోరైడ్ బాధితులను పరామర్శించారు. నీటి సమస్యను పరిశీలించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. దిరిశవంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు ఆయన దష్టికి తీసుకురావడంతో పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు ఇబ్బందికరంగా ఉన్న బోర్ నీటిని తాగుతున్నట్లు గమనించిన ఆయన పాఠశాల హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్ ప్రభావం ఎక్కువగా ఉన్న బోర్ వాటర్‌ను విద్యార్థుల చేత ఎలా తాగిస్తున్నారని ప్రశ్నించారు. ప్రమాదకరమైన ఫ్లోరైడ్ వాటర్ తాగడం వల్ల ఎదిగే వయసులో విద్యార్థులు అనారోగ్యం పాలవుతారని గ్రహించలేదా.? అంటూ ప్రశ్నించారు. ఇంత నిర్లక్ష్యంగా ఎలా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికక్కడే బోర్ వాటర్‌ని పరీక్ష చేయించారు. విద్యార్థులకు అక్కడి బోర్ వాటర్‌లో ఉన్న ఫ్లోరైడ్ వివరాలను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. బోర్ వాటర్ తాగవద్దని, సురక్షిత జలాలు వాటర్ బాటిల్‌లో తెచ్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వీడాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తాగునీటి సమస్యలను గుర్తించి సురక్షిత జలాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేకంగా ట్యాంకర్ల ద్వారా సురక్షిత జలాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. దిరిశవంచలో ఒకరు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆక్రమణ విషయాన్ని పరిశీలన చేయాలని తహశీల్దార్ జయలక్ష్మిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ కిరణ్ కుమార్, డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటేశ్వర్లు, డిపిఓ వెంకటేశ్వరరావు, డిడిఓ కే.శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ విశ్వనాథరెడ్డి, ఆయా శాఖల అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గంజాయి కట్టడికి నిఘా

(మొదటిపేజీ తరువాయి)

కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపి అరికట్టాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులను చాల సీరియస్‌గా తీసుకొని, పిర్యాదు వచ్చిన వెంటనే కేస్ నమోదు చేసుకొని వేగంగా దర్యాప్తు చేయాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు జి.రామాంజనేయులు, ఎండి.మోయిన్, ఎ.శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, డిసిఆర్బి డిఎస్పి పి.బాలమురళీకష్ణ, జిల్లాలోని సిఐలు, ఎస్సై లు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటి సంతకాల ఉద్యమం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా భావించి అందరూ దిగ్విజయం చేస్తున్నారని గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు తెలిపారు. గురువారం మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు.

నియోజకవర్గాల అభివద్ధి కోసం విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు..

(మొదటిపేజీ తరువాయి)

విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గం యూనిట్ కార్యాలయంలో ప్రతి మంగళ, బుధ, శుక్రవారం రోజుల్లో తాను ప్రజలకు అందుబాటు లో ఉంటానని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలు సమస్యలపై ఎప్పుడైనా తనను కలుసుకోవచ్చునని ఆయన తెలియజేశారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం, ఆక్వారంగం, విద్యా రంగం అభివద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. సందర్భంగా బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసనసభ్యులు నరేంద్ర వర్మ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సి.పి.ఓ ఎస్.రాజు, జిల్లా పంచాయితి అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తహసిల్దార్ సలీమా, తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజన్ యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలి నియోజకవర్గాల అభివద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేసి సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల జిల్లా లోని 6 నియోజక వర్గాలకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల సిబ్బందితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వీక్షణ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి షోలెం రాజు, ఏపీ సీపీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు, మున్సిపల్ డి ఈ కష్ణారెడ్డి, ఏపీ సిపిడిసిఎల్ ఈఈలు, డి ఈ లు,ఏఈలు మరియు ఈ టి సి ఎలక్ట్రికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ కనిగిరి సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.232/2021

బిట్వీన్

మాసిపల్లి రామయ్య .... వాది

మరియు

కూనపల్లి సాగరిక వగైరా ... ప్రతివాదులు

టు

ప్రతివాదులు : 1.కూనపల్లి సాగరిక భర్త గంగాధర్ (లేటు) వయస్సు 42 సం.లు

2. కూనపల్లి కృష్ణవేణి భర్త రంగారావు (లేటు) వయస్సు 66 సం.లు

అడ్రస్: కలుజువ్వలపాడు గ్రామం, తర్లపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై దావాలో మీరు ప్రతివాదులు అయిఉన్నారు. పై దావాకు సంబంధించి శ్రీ కోర్టు వారి తరఫున మీకు అనేక సార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute service ద్వారా మీకు సమన్లు/నోటీసు నిమిత్తం ప్రజాశక్తి ప్రకాశం జిల్లా ఎడిషన్ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు తే.17-11-2025కి వాయిదా వేసినారు. కావున మీరు తేదీ :17-11-2025 ఉ. గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, నీ తరపు గౌ.న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. మీరు హాజరు కానియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(ఈ ప్రకటన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 17-11-2025

సాధు కొండలరావు,
వాది తరపున న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్:9440432595

CHANIKYA COLLEGE OF EDUCATION

Ongole Road, Giddaluru (V & M) Prakasam (Dist)., AP. 523357
(Recognised by N.C. T. E & Affiliated To Andhra Kesari University)
Website: www.chanikya institutions.in, Email: chanikyaeducations@gmail.com
CELL: 7981849413 , 9071043046

B.Ed. ADMISSIONS NOTIFICATION -2025
CATEGORY-B(25%)UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from EdCET-2025 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2025-2027. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, Spot admissions will be conducted at college from 14-11-2025 to 17-11-2025. Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Secretary & Correspondent : 9071043046

SRI RAJA RAJESWARI COLLGE OF EDUCATION(B.Ed)

Pulipadu (V)Mundlamuru (MD)Darsi (Taluk)Prakasam -523265(Recognised by N.C.T.E and Affilited to Andhrakesari University)Website:WWW.srrcoe.in
Email:reddy.to@gmail.com

B.ED.ADMISSIONS NOTIFICATION -2025
CATEGORY -B (25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS (CATEGORY -A)

Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidate 's seeking admissions into two years B.Ed course for the year 2025-2027. Applications can be obtained from the college website or office in person at working seats.CAT -B spot admissions will be conducted at college from 14-11-2025 to 17-11-2025 Interested candidates may come with original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Contacts:Secratary &Correspondent:9849379952. Principal:6303504066

REPALLE CHRISTIAN COLLEGE OF EDUCATION
REPALLE, BAPATLA DIST. A.P-522265

UNDER THE MANAGEMENT OF INDIA RURAL EVANGILICAL FELLOWSHIP, APPORVED BY NCTE, AFFILATED TO ACHARYA NAGARJUNA UNIVERSITY
ADMISSIONS NOTIFICATIONS FOR B.Ed COURSE UNDER SPOT & CAT'B'

ELIGIBLE CANDIDATES CAN ATTEND FOR SPOT AND CATEGORY "B" QUOTA ADMISSIONS IN TO B.Ed COURSE FOR THE ACADEMIC YEAR 2025-26 ALONG WITH ALL ORIGINAL CERTIFICATES ON OR BEFORE 15-11-2025 FOR MQ AND 17-11-2025 FOR SPOT ADMISSIONS ARE SUBJECTED TO GUIDELINES AND APPROVAL OF COMPETENT AUTHORITY

9247248726,9849173414

Sd/- BISHOP Dr. EMMANUEL REBBA
SECRETARY & CORRESPONDENT

College code:SSCP Estd:2016

SRI SRINIVASA COLLEGE OF EDUCATION

Darsi (V) (MD) Prakasam - 523247
(Recognised by N.C.T.E and Affilited to Andhrakesari University)
Email:srisrinivasaedn@gmail.com,srisrinivasaeducationaldevelopmentsocity
Cell : 9618630999,9494247888

B.ED.ADMISSIONS NOTIFICATION -2025
CATEGORY -B (25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS (CATEGORY -A)

Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidate 's seeking admissions into two years B.Ed course for the year 2025-2027. Applications can be obtained from the college website or office in person at working seats.CAT -B spot admissions will be conducted at college from 14-11-2025 to 17-11-2025 Interested candidates may come with original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Secratary &Correspondent **Principal**

College code:SLDC Estd:2016

SRI LALITHADEVI COLLEGE OF EDUCATION

Rajampalli (V) Darsi (MD) Prakasam - 523247
(Recognised by N.C.T.E and Affilited to Andhrakesari University)
Hanumayan Educational Socity
Email:srilalithadevibedcollege@gmail.com, Cell : 9848688473,8919079681

B.ED.ADMISSIONS NOTIFICATION -2025
CATEGORY -B (25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS (CATEGORY -A)

Applications are invited from Edcet -2025 qualified or Non EDCET candidate 's seeking admissions into two years B.Ed course for the year 2025-2027. Applications can be obtained from the college website or office in person at working seats.CAT -B spot admissions will be conducted at college from 14-11-2025 to 17-11-2025 Interested candidates may come with original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Secratary &Correspondent **Principal**

SRI SARASWATHI COLLEGE OF EDUCATION (B.Ed)

Sri Saraswathi nagar,Tallur(vill&MD), Prakasam(Dist) -523264
(Recognised by N.C. T. E & Affiliated To Andhrakesari University)
Website:srisaraswathibedcollege.com,CELL:9848879655,8919145066.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2025
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2025 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2025-2027 . Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, spot admissions will be conducted at college from 14-11-2025 to 17-11-2025 Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Principal

SHAIDA COLLEGE OF EDUCATION (B.Ed)

DARSI (V) Kurichedu Road, DARSI (M), Prakasam(Dist) -523247
(Recognised by N.C. T. E & Affiliated To Andhrakesari University)
Website:smeducationalsociety.com,CELL:9848985128,9603994212.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2025
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2025 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2025-2027. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, spot admissions will be conducted at college from 14-11-2025 to 17-11-2025 Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 73 SEATS
EWS Quota - 10 seats

Principal

సంక్షేమం లేని హాస్టళ్లు..

(మొదటిపేజీ తరువాయి)

టాయిలెట్స్ లేవు.

మురికి కూపంలో హాస్టల్...

ఆ శాఖ జిల్లా అధికారి కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న కాలేజీ హాస్టల్‌లో ఇంటర్, పాలిటెక్నిక్, నుంచి పిజి వరకు చదివే 70 మంది విద్యార్థులకు నిర్దేశించిన సొంత భవనం చుట్టూ చెరువును తలపించే మురుగునీటితో నిండి వుంది. ఇక్కడ స్నానాల గదుల్లేక అపరిశుభ్ర వాతావరణంలో ఆరుబయటే స్నానం చేస్తున్నారు. కాలకత్యాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్లకు వెళ్లాలంటే సర్కస్ ఫీట్స్ చేయాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ మరింత అపరిశుభ్రంగా ఉంది. వర్షం పడితే, గదుల్లో కురుస్తుడటంతో పక్కలు తడవకుండా నీరు పడే చోటులో విద్యార్థులు పాత్రలు పెట్టుకోవడం గమనార్హం.

బాత్‌రూమ్‌లు ప్రారంభించక..

ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాలేజీ బాలుర హాస్టల్ సొంత భవనానికి ఇటీవల లక్షలు వెచ్చించి సొబగులు అద్దారు. ఇక్కడ గతంలో నిర్మించిన వాటికి రంగులు పూశారు. బాత్‌రూమ్‌లకు రన్నింగ్ వాటర్ లేక వినియోగంలోకి రానందున ఆరుబయటే స్నానాలు ముగిస్తున్నారు. తాగునీరు సప్లై లేక బయట కొనుక్కుంటున్నారు. మామిడిపాలెంలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న హాస్టల్ భవనం జైలును తలపిస్తోంది. చిన్నపాటి ఇరుకు గదులు, వర్షానికి తడిసి ముద్దయ్యే వాతావరణం, అన్నవరప్పాడులో అద్దె భవనంలో నిర్వహిస్తున్న బాలుర హాస్టల్‌కు తగినన్ని టాయిలెట్స్ లేవు..పాత రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న హాస్టల్ అర కొర వసతులు నడుమ నడుస్తోంది. ఎంపిడిఒ ఆఫీస్ ఎదురు పాత అద్దె భవనంలో నిర్వహిస్తున్న బాలికల హాస్టల్ వర్షానికి తడిసే పరిస్థితి ఉంది. అంబేద్కర్ భవన్ వద్ద సొంత భవన్ లో ఉన్న ఆనంద నిలయం, అన్నవరప్పాడు అద్దె భవనం లో ఉన్న మరో హాస్టల్‌లో తగినన్ని వసతులు లేవు.

50 ఏళ్లుగా అద్దె భవనంలోనే..

ఒంగోలు నగరంలో ఉన్న నాలుగు బీసీ హాస్టళ్ళు ప్రైవేట్ భవనాల్లోనే నిర్వహించడం గమనార్హం. 1974లో జిల్లా కు మంజూరు అయిన బిసి బాలుర, బాలికల హాస్టళ్లు ప్రైవేట్ భవనాల్లో నిర్వహించడం వెనుక పాలకులకు సంక్షేమం పట్ల, బిసిల పట్ల ఎంత ప్రాధాన్యత ఉందో ఆచరణ రుజువు చేస్తుంది. వీటితో పాటు 2008లో 2011లో మంజూరు అయిన బాలికల, బాలుర, కాలేజీ హాస్టళ్ళు కూడా ప్రైవేట్ భవనాల్లోనే ఉన్నాయి. బాలికలకు ఏర్పాటు చేసిన తొలి హాస్టల్ కార్పొరేషన్‌కు చెందిన భవనంలో అద్దె ప్రాతిపదికన నిర్వహిస్తుండగా సుమారు రూ.9 లక్షలు అద్దె బకాయిలు పెండింగ్ ఉన్నాయని, అద్దె పెంచని కారణంగా భవనం ఖాళీ చేయాలని కార్పొరేషన్ ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. లాయర్‌పేటలో మూడు అంతస్తుల ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్న బీసీ కాలేజీ హాస్టల్ బూత్ బంగ్లాను తలపిస్తోంది.

సంస్థాగత సమస్యలు కోకొల్లలు..

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెరగనందున మెనూ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. విద్యార్థుల సంఖ్య పరిమితంగా ఉన్న హాస్టల్ నిర్వహణ వార్డెన్లకు ఆర్థికభారం అవుతుంది.

మఅధికారుల స్పందన..

అరకొర వసతులు నడుమ అద్దె భవనాల్లో నిర్వహించడం గురించి అధికారులను వివరణ కోరగా.. హాస్టల్ నిర్వహణకు ఏ ఒక్కరూ భవనాలు ఇవ్వడం లేదని, ఇచ్చినా తగిన సౌకర్యాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. సౌకర్యాలు మెరుగు పరచాలని ఒత్తిడి చేస్తే ఖాళీ చేయమని బెదిరిస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చే అద్దెలకు సరైన భవనాలు దొరకడం లేదని బదులిచ్చారు.

ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని పెద అలవలపాడులో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద అలవలపాడు ప్రజలకు నీటి సమస్యను తీర్చేందుకు ఈ ట్యాంకు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ.1290 కోట్ల నిధులతో పశ్చిమ ప్రకాశంలో ఐదు నియోజకవర్గాల్లో 26 మండలాలకు ఇంటింటికీ కుళాయి ద్వారా నీటిని సరఫరా చేసి పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా పిసిపల్లి మండలానికి 29 ఓవర్ ట్యాంకులు మంజూరైనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ విశ్వనాథరెడ్డి, ఎఇలు పవన్ కుమార్,శ్రీకాంత్, ఎఎంఆర్ అండ్ సుధాకర్ జాయింట్ వెంచర్ వైస్ ప్రెసిడెంట్ బాల కష్ణ చిన్ను, ప్రాజెక్ట్ మేనేజర్ వీరారెడ్డి ,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్, సర్వేయర్ సురేంద్ర, ఎంపిడిఒ కష్ణారావు, ఎంఇఒలు సంజీవ్ శ్రీనివాసరావు పి ఎస్‌ఎస్ రాంప్రసాద్, పిఎసిఎస్ ఛైర్మన్ పరిమి ఈశ్వరయ్య, టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, గడ్డం బాలసుబ్బయ్య, వడ్డెంపూడి వెంకట్రావు ,నాగేంద్రబాబు, గోగడ వెంకటరావు, కరణం తిరుపతిరావు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

మండల పరిధిలోని వెంగలాపురంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పిసిపల్లి పిఎసిఎస్ ఛైర్మన్ పరిమి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. పెద్దఅలవలపాడులో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-టంగుటూరు

. టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి చింతలపాలెం, దావగూడూరు, కాకుటూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,461 పొగాకు బేళ్ళ ను అమ్మకానికి తెచ్చారు. అందులో 1037 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 424 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.340, అత్యల్ప ధర రూ.59, సరాసరి ధర రూ.194-71 పైసలు పలికింది. పొగాకు వేలంలో 16 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

కొండపి : కొండపి వేలం కేంద్రానికి క్లస్టర్ పరిధిలోని మూగచింతల, గుర్రప్పుడియా, నెన్నూరుపాడు, కె.అగ్రహారం, చతుకుపాడు గ్రామాలకు చెందిన రైతులు 1,188 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. ఒదులో 1055 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 133 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ 340,కనిష్ట ధర రూ.60, సరాసరి ధర రూ.179.48 పైసలు పలికింది. వేలంలో 13 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నట్లు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్

మూడు కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైలులో పోలీసులు గురువారం విస్తతంగా తనిఖీలు నిర్వహించారు. ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒంగోలు రైల్వే స్టేషన్ వద్ద నుంచి శింగరాయకొండ రైల్వేస్టేషన్ వరకూ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు. చెన్నైకి చెందిన ఎస్.గోవిందు అనే వ్యక్తి వద్ద మూడు కేజీల గంజాయి ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఒంగోలు రైల్వే జిఆర్‌పి పోలీసులకు అప్పగించారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను నాగులుప్పలపాడు శాఖా గ్రంథాలయంలో గురువారం ఎంఇఒ రవి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజ అభివద్ధికి పునాదులని తెలిపారు. పుస్తక పఠనంతో విద్యార్థుల ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పఠన ప్రోత్సాహక ఉపన్యాసాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకుడు ఎం. శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు మండా కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి అభివృద్ధికి కృషి చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి మద్దిపాడు

వైసిపి అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి కోరారు. మండల పరిది లోని ఇనమనమెళ్ళూరు గ్రామం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అనంతరం మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మద్దిపాడు మండల పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు గద్దె జాలయ్య , వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపిపి

CHANGE OF NAME

I, **CHERUVU TIRUMALESWAR** (Old name), S/o **DURGA PRASAD** resident at H.No. 37-1-408/14, Ongole - 523001, Prakasam District, Andhra Pradesh, India. I have Changed my name as **CHERUVU THIRUMALESWAR** (New Name) S/o **DURGA PRASAD** Hereafter my name is known as **CHERUVU THIRUMALESWAR** (New Name) S/o **DURGA PRASAD.**

CHANGE OF NAME

I, **SHAIK ABDULKALM** (Old name), S/O **SHAIK YASIN SAHEB** resident at H.No. 8-216, Podili town, Podili Mandal, PIN - 523240, Prakasam District, Andhra Pradesh, India. I, have Changed my name **SHAIK ABDUL KALAM** (New Name) S/O **SHAIK YASIN SAHEB** Hereafter my name is known as **SHAIK ABDUL KALAM** (New Name) S/O **SHAIK YASIN SAHEB .**

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S 37/25

బిట్వీన్ :
కత్తుల రాము ....వాది
V/s
పేట శ్రీనివాసరావు ...ప్రతివాది
టు:
పేట శ్రీనివాసరావు S/o రామ్మోహన్‌రావు, R/o వెల్లటూరు(P.o), భట్టిప్రోలు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు వాది మీపై మీరు వ్రాయించి యిచ్చిన కాంట్రాక్టు ది.28-10-2023న వ్రాయించి యిచ్చిన విక్రయ కాంట్రాక్టు ప్రకారం రిజిష్టర్ దస్తావేజులు వ్రాయించి ఇవ్వమని అలా మీరు వ్రాసి ఇవ్వనిచో పై కోర్టువారి ద్వారా విక్రయ దస్తావేజులు వ్రాయించి రిజిష్టర్ చేయమని పై నెంబర్ దావాను వాది దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకొనందున శ్రీకోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచమని ది.09-10-25వ తేదిన వుత్తర్వులు చేసివున్నారు. కావున మీరు ది.21-11-2025వ తేదిన ఉదయం 10:30 లకు పై కోర్టువారి ఎదుట స్వయముగాని, మీ ప్లీడర్ ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుములముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:21-11-2025

శ్రీ పరుచూరి శ్రీహరిప్రసాద్
పిటీషనర్ తరువు అడ్వకేట్, తెనాలి.
సెల్ నెం.8121803673.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A 379/25 in O.S 37/25

బిట్వీన్ :
కత్తుల రాము ....పిటిషనర్/వాది
V/s
పేట శ్రీనివాసరావు
....రెస్పాండెంట్/ప్రతివాది
టు:
పేట శ్రీనివాసరావు S/o రామ్మోహన్‌రావు, R/o వెల్లటూరు (P.o), భట్టిప్రోలు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో I.A 379/25 పిటీషన్‌ను మీపై టెంపరరీ వుత్తర్వులు ఇప్పించవలసినదిగా పై దావాతో పాటు పిటీషనరు/వాది పై పిటీషన్ దాఖలు చేసి యున్నాడు. శ్రీ కోర్టువారు టెంపరరీ ఇంజక్షన్ వుత్తర్వులు దయచేయుచు మీకు నోటీసు ఇవ్వవలసిన దిగా వుత్తర్వులు చేసియున్నారు. సదరు వుత్తర్వులు ప్రకారం మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనకపోవుటచే ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియ పరచమని వుత్తర్వులు చేసిన్నారు. కావున మీరు పై కోర్టును ది.21-11-2025వ తేదిన ఉదయం 10:30 లకు స్వయముగాని, మీ ప్లీడర్ ద్వారా గాని పై కోర్టులో హాజరై పై పిటిషనులో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుములముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:21-11-2025

శ్రీ పరుచూరి శ్రీహరిప్రసాద్
పిటీషనర్ తరువు అడ్వకేట్,
తెనాలి.
సెల్ నెం.8121803673.

దోమల నివారణకు చర్యలు : సర్పంచి

ప్రజాశక్తి- మద్దిపాడు

దోమల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు గ్రామ సర్పంచి శిల్పా సౌందర్య తెలిపారు. గ్రామంలో గురువారం రాత్రి ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అజయ్ కీర్తి, దాసరి రమేష్, హెల్త్ సూపర్ వైజర్ బాలకోటయ్య, హెల్త్ అసిస్టెంట్ ఎస్‌కె. దరియా, ఎఎన్‌ఎం గీతారాణి, ఎంఎల్‌హెచ్ అఖిల కుమారి, ఆశా కార్యకర్తలు సుప్రియ వెంకటరత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫాగింగ్‌ను పర్యవేక్షిస్తున్న సర్పంచి శిల్పా సౌందర్య

SIDDAMURTHY MALLIKARJUNA REDDY COLLEGE OF PHYSICAL EDUCATION

Singarayakonda, Prakasam (Dt)-523101.

(Affiliated to A.K.University Ongole & Recognised by NCTE Delhi)

Ph : 7989115225, 8499962024.

siddamurthymallikarjunareddy@gmail.com, website:smrcpe.org

B.P.Ed ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS

Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.P.Ed., Seats for the Batch 2025-26 Last Date for Receipt of Filled Applications and Allotments is 17-11-2025 Seats Will be filled as per the norms of the Convenor AP PECET-2025 and APPECET-2025 GUNTUR.

Secretary / Correspondent **Principal**

కార్మికుల పోరాటంతోనే వేతన పెంపు : సిఐటియు

ప్రజాశక్తి - అద్దంకి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర 15వ మహాసభలు జయప్రదం చేయాలని యూనియన్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. సిఐటియు మండలం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర 15వ మహాసభలు ఈనెల 15, 16 తేదీల్లో ఒంగోలులో జరగనున్నట్లు తెలిపారు. అనంతపురంలో 14వ మహాసభ నుండి గడిచిన మూడేళ్లలో కార్మికుల సమస్యలు పరిష్కారం, వేతనాల పెంపు కోసం విరోచిత పోరాటాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 11 వరకు 16 రోజులు పాటు జరిగిన సమ్మె కార్మికులకు ఎన్నో రాయితీలు సాధించి పెట్టిందని అన్నారు. ఇంజనీరింగ్

మాట్లాడుతున్న సిఐటియు కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు

కార్మికులు జీతాలు పెంపుకు జూలైలో 10 రోజులు పాటు సమ్మె నిర్వహించిన ఫలితంగా కార్మికుల జీతాలు పెరిగాయని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల చేసినట్లు గుర్తు చేశారు. రోజువారీ కార్మికుల వేతనాలు రూ.15 వేలు పెంచడంలో ఫలితం సాధించినట్లు చెప్పారు. 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండు చేశారు. ఈనెల 15న ఒంగోలు మున్సిపల్ ఆఫీస్ నుండి భారీ ప్రదర్శన అనంతరం అద్దంకి బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బి గోపిమూర్తి, మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర నాయకత్వం, సిఐటియు నాయకులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదాం, మున్సిపల్ కార్యదర్శి ఉసురుపాటి శామ్యూల్, దాసరి వీరయ్య, మున్నంగి కోటేశ్వరరావు, ఎం ప్రేమ్ పాల్గొన్నారు.

రంగారావును సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

రంగారావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - బాపట్ల

రవాణా శాఖలో అత్యుత్తమ సేవలు అందించి ఇటీవల సిఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంవిఐ డివిబి రంగారావును టాటా ఏస్ వాహన యజమానుల అసోసియేషన్ నాయకులు గురువారం సన్మానించారు. విధి నిర్వహణలో నిబద్ధతే ఈ ఘనతకు మార్గమనే సూత్రాన్ని నమ్మిన రంగారావు తుఫాను సమయంలో అందించిన సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రసాదం బాలకృష్ణ, నన్నం కోటేశ్వరరావు, ఖాసింవలి, బోయిన హరిప్రసాద్, రాధా, నాని, గోపి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న టిడిపి నాయకులు

సంస్థాగత కమిటీల ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - అద్దంకి

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబు, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనలతో నూతనంగా ఎన్నికైన పట్టణ, మండల, గ్రామ, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణస్వీకార మహోత్సవం పట్టణంలోని పోతురాజు గండిలోని తెలుగుదేశం కార్యాలయంలో నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు పఠాన్ షమీమ్ ఖాన్ హాజరై సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి చెమట చుక్క నుంచి పుట్టిన తెలుగుదేశం పేదవాని ఆత్మగౌరవాన్ని కాపాడిందని అన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న డిఎల్డిఓ పద్మావతి

ఇంటి పన్నులు వసూలు చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని డిఎల్డిఓ పద్మావతి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్ల ద్వారా పరిపాలన, అభివృద్ధి సజావుగా జరుగుతుందని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని చెప్పారు. గ్రామాల్లో చెత్తాచెదారం తొలగించడమే కాక మురుగు కాలువల్లో పూడికతీత చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పారిశుద్ధ్యంతో పాటు గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందిస్తూ నూరు శాతం పన్నులు వసూళ్లు చేపట్టే పంచాయతీలను ఉత్తమ పంచాయతీలుగా గుర్తించి అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఆర్థిక వనరులు అభివృద్ధి చేసుకోవడం ద్వారానే అభివృద్ధి పనులు చేసేందుకు వీలుంటుందని అన్నారు. అందుకు అనుగుణంగా పారిశుధ్యం, రోడ్లు, డ్రైన్లు వంటి మౌళిక వసతుల కల్పనకు అనుగుణంగా అవార్డులు పొందే విధంగా కృషి చేయాలని అన్నారు. సీనల్ వ్యాధులు విస్తరించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, ఈఒపిఆర్డి విజయబాబు పాల్గొన్నారు.

ఎల్ఐసి ప్రైవేటీకరణ మానుకోవాలి

సిఐటియు మహాసభల ప్రచారంలో నేతల డిమాండ్

ప్రజాశక్తి - రేపల్లె

ఎల్ఐసి ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని సిఐటియు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. సిఐటియు అఖిల భారత మహాసభలు మొట్ట మొదటిసారి ఆంధ్ర రాష్ట్రంలో 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు జరుగుతున్న నేపథ్యంలో సిఐటియు నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ట్రెజరర్ సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వరంగాన్ని కాపాడాలని కోరారు. ఎల్ఐసిలో ప్రభుత్వ వాటా అమ్మకాన్ని విరమించుకోవాలన్నారు. బ్యాంకింగ్, రైల్వే, బిఎస్ఎన్ఎల్ వంటి ప్రభుత్వరంగ సంస్థలను కాపాడడం కోసం సిఐటియు దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ వంటి ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేటీకరించొద్దని సిఐటియు సుదీర్ఘ పోరాటం

ప్రచారం చేస్తున్న సిఐటియు కార్యకర్తలు

చేస్తుందని అన్నారు. చారిత్రాత్మకమైన సిఐటియు అఖిల భారత మహాసభల్లో భాగంగా 2026 జనవరి 4న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభకు కార్మికవర్గం తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు ఎఐఇయుఎ బ్రాంచ్ కార్యదర్శి కె ఏడుకొండలు, అధ్యక్షులు శ్రీనివాసరావు, కె యూన్సీ, కె ఆశీర్వాదం, డి అగస్టిన్, సిహెచ్ ప్రకాష్, వై నవీన్ పాల్గొన్నారు.

చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంపిడిఒ స్వరూపరాణి

పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలి

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలని, ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కార్యక్రమం క్రింద థీమ్ 5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజెస్పై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులకు ఒకరోజు శిక్షణ గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలను అభివృద్ధి బాటలో ఎలా నడిపించాలో వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, సమన్వయంతో పనిచేసి అభివృద్ధి జరిగేటట్లు చూడాలని కోరారు. తొలుత మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ కె సుమంత్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, రిసోర్స్ పర్సన్ బి రాంబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

ప్రజాశక్తి - బల్లికురవ

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా 1982 మార్చి 29న ఎన్టిఆర్ స్థాపించిన తెలుగుదేశం ఐదుసార్లు అప్రతి హతంగా అధికారాన్ని చేజిక్కించుకొని మహా కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం ప్రసాద్ అన్నారు. సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో నిర్దేశిత లక్ష్యాలు సాధిస్తూ ముందుకు పోతుందన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సంస్థాగత కమిటీల ప్రమాణ స్వీకారంలో ఆయన మాట్లాడారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఎన్టిఆర్, గొట్టిపాటి విగ్రహాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షునిగా ధూళిపాళ్ల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా కత్తి అశోక్ బాబు, కార్యవర్గ సభ్యులు, గ్రామ, బూత అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయించారు. గడచిన ఐదేళ్లలో అత్యంత శక్తివంతమైన తెలుగుజాతి రాష్ట్రంలో అచేతన స్థితికి చేరిందని అన్నారు. ఎటు చూసినా హత్యలు, దౌర్జన్యాలు, ఆక్రమణలు, కూల్చివేతల పర్వం కొనసాగిందని అన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారథ్యంలో

మాట్లాడుతున్న టిడిపి ఉపాధ్యక్షులు మన్నెం ప్రసాద్

చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు ధూళిపాళ్ల హనుమంతరావు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సిఎం చంద్రబాబు, మంత్రి గొట్టిపాటి రవికుమార్కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు కోయ వేరయ్య, ఎఎంసి ఉపాధ్యక్షులు దేవినేని నరేంద్ర, నీటి సంఘం అధ్యక్షులు దరిశి రామస్వామి, సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు, మాలపాటి సుబ్బయ్య, మామిళ్ల ప్రవీణ్, క్లస్టర్ ఇంచార్జ్ మందలపు సుధాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ మహ్మద్అఖిబ్ జావేద్

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచుల శిక్షణ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మహమ్మద్ అఖిబ్ జావేద్ మాట్లాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లోని నలువైపుల ఉన్న రోడ్ల వెంట చెత్త వేయకుండా చూడాలని చెప్పారు. ఎస్డబ్ల్యుపి కేంద్రాలకు చెత్త చేర్చి ప్రాసెస్ చేయించాలని అన్నారు. యద్దనపూడి సచివాలయ కార్యదర్శి కె శ్రీనివాసరావు సర్పంచుల విధులు, బాధ్యతలు వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్పై మొదటి రోజు శిక్షణ ఇచ్చారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచటానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. డిప్యూటీ ఎంపిడిఒ కృష్ణ మాట్లాడుతూ మోంథా తుఫాన్ తర్వాత గ్రామాల్లో అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు, తాగునీటి వనరులు శుద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. చెత్తనుండి సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలని అన్నారు. టిఇ టిసిహెచ్ శ్రీనివాస్ శిక్షణ ఉద్దేశ్యం వివరించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాసు, పంచాయతీ కార్యదర్శులు శివ ప్రసాద్, రాణి, జ్యోతి, మోహన్ బాబు పాల్గొన్నారు.

లక్ష్మయ్య సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - బాపట్ల

పురపాలక కార్యాలయ మేనేజర్గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మయ్య ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శిగా కమిషనర్ హోదాలో పదోన్నతిపై వెళుతున్న సందర్భంగా ఆయనను పురపాలక అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి మాట్లాడుతూ బాపట్లలో మేనేజర్గా విధులు నిర్వర్తించిన పిడికిటి లక్ష్మయ్య పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు.



లక్ష్మయ్యను అభినందిస్తున్న అధికారులు

కార్యక్రమంలో టిపిఒ మల్లికార్జునరావు, ఆర్ఒ జబ్బార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు కరుణ, నజీర్ పాల్గొన్నారు.

వాహనాలు నడిపే మైనర్లకు

రూ.5035 చొప్పున జరిమానా

ట్రాఫిక్ సిఐ జగదీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్

కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ సిఐ జగదీష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మైనర్లు వాహనాలు నడుపుతున్న ఘటనలపై ఒంగోలు ట్రాఫిక్ సీఐ జగదీష్, వారి సిబ్బంది గురువారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. వాహనాలు నడుపుతున్న ప్రతి మైనర్‌కు రూ.5035 జరిమానా విధించి, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ పిల్లలకు వాహనాలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదని, అలాంటి అనుమతితో ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులూ చట్టపరంగా బాధ్యులవుతారని వారికి హెచ్చరికలు జారీ చేశారు. ఇది మొదటి తప్పిదంగా పరిగణించి కేవలం జరిమానా మాత్రమే విధించామని, ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదని సూచించారు. ఓవర్ స్పీడ్, ఆపోజిట్ డ్రైవింగ్, సరైన పత్రాలు లేని వాహనాలపై కూడా జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా డ్రోన్ సహాయంతో పట్టణంలోని రద్దీ ప్రాంతాలను గుర్తించి, వాటి సమాచారం రూట్ మొబైల్ సిబ్బందికి హ్యాండ్‌సెట్‌ల ద్వారా అందజేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు శ్రీను, మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

తుపాను నష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలి

- నష్టపోయిన ప్రతి రైతుకూ నష్టపరిహారం అందించాలి..
- మీడియా సమావేశంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మొంథా తుఫాన్ వల్ల జరిగిన అపారమైన పంట నష్టాన్ని మరోసారి సమగ్రమైన ఎన్యుమరేషన్ చేపట్టి ప్రతి రైతుకూ సహాయం అందించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. మొంథా తుఫాన్ వల్ల ప్రకాశం జిల్లాలో జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం సరిగా సర్వే చేయలేదని, జిల్లా లో కేవలం 30 వేల ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు అంచనా వేయడం పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ గ్రామ స్థాయి వ్యవసాయశాఖ సహాయకుల సేవలను ఉపయోగించుకోలేదని విమర్శించారు. జిల్లాలో వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. కూటమి ప్రభుత్వానికి శనగ, పొగాకు, మిర్చి, వరి, వంటి ఏ పంటకూ సరైన గిట్టుబాటు ధర కల్పించక రైతులు తీవ్రంగా నష్టపోగా మరో వైపు తుఫాన్ నష్టం అంచనాలో రైతులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు జోక్యం చేసుకుని గ్రామస్థాయిలో మరోసారి సమగ్రమైన సర్వే చేపట్టి ప్రతి రైతును ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవివిఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నష్టం తగ్గించి చూపించి రైతులను దగా చేస్తుందని దుయ్యబట్టారు. సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జిబత్తుల బ్రహ్మానంద రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జి చుండూరి రవిబాబు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

అందెశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ మరణం తెలుగు సామాజిక చైతన్య సాహిత్యానికి తీరని లోటని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ వద్ద ఉన్న మంచిపుస్తకం వద్ద జరిగిన అందెశ్రీ సంతాప సభకు బిఎస్‌పి మాజీ జిల్లా అధ్యక్షులు మిరియం అంజిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యమ నేత పేరం సత్యం, బహుజన కెరటాలు కోటి,రెడ్ స్టార్ బీమవరపు సుబ్బారావు, విశ్రాంత రెవెన్యూ అధికారి పేరయ్య, జార్జి, బిసి సమన్వయ కమిటీ కార్యదర్శి గుంటూరు మస్తాన్, నాయీ బ్రాహ్మణ సంఘం దర్శకుంట్ల ఆదినారాయణ, కె. పెద్దన్న, బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జనశిక్షణ సంస్థ ఒంగోలు ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం పేర్నమిట్ట గ్రామం రాజీవ్ నగర్‌లో జరిగిన ఈ వేడుకల్లో గిరిజన మహిళలు పాల్గొని భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో జనశిక్షణ సంస్థ డైరెక్టర్ పుట్టా శ్రీనివాస్, హరికష్ణ, కె.శివకష్ణ, రాజీవ్ నగర్ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'ఆంధ్రకేసరి' డిగ్రీ పరీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ మూడో మరియు ఐదో సెమిస్టర్ పరీక్షలు ఎటువంటి అంతరాయాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు.గురువారం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు ఒంగోలులోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరా పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ల పర్యటన, నకిలీ నిరోధ చర్యలు కఠినంగా అమలవుతున్నాయని తెలిపారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించండి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఈ నెల 26న దళిత బహుజనులు ఘనంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. గురువారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ దళితుల పోరాటాలు, ఆచరణ వల్లే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వంలో దళితులు ఏమరుపాటుగా ఉంటే, దళితుల హక్కుల్ని కాల రాసే ప్రమాదం ఉందన్నారు. మనువాద పాలకుల ఏలికలో దళిత బహుజనులు నిరంతరం అప్రమత్తులై ఉండాలన్నారు. దళిత సంస్కృతిని, ఆచార సాంప్రదాయాలను, ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ద్వారకా నగర్, లింగారెడ్డి కుంట, మిల్క్ ప్రాజెక్ట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి.రంగారావు తెలియజేశారు. వినియోగదారులు గమనించి.. సహకరించాలని కోరారు.

– డి1 పరిధిలో 11 లాయర్ పేట ఫీడర్, మరియు 11 కెవి విఐపి ఫీడర్‌లో లైనుకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించటం కోసం గాంధీ పార్కు, మాంటిసోరి స్కూల్, కొండయ్య బంకు రోడ్డు , టెంపుల్ టవర్, సాయిబాబా టెంపుల్ వెనుక వైపు, రంగారాయుడు చెరువు టర్నింగ్, రైతు బజారు, సంఘం డైరీ లైన్, సాయిబాబా గుడి, లాయర్ పేట, విఐపి రోడ్ ఐబాకో ఐస్‌క్రీమ్ పార్లర్, కళానికేతన్, మంగమూరు డొంక సిగ్నల్ పాయింట్ వరకు ఏరియాలలో శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్ డిఇఇ తెలిపారు.

మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పలు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల

పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రాంతంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. తుపాన్ వరద ప్రభావిత ప్రాంతాలైన ఒంగోలు నగరంలోని సుజాతనగర్, పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రాంతం లంబాడీ డొంకలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి దామచర్ల గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా ,ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. మురుగు నీరు నిల్వ లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పిటిసి ప్రిన్సిపల్ రాధిక, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరావు, టిడిపి నాయకులు మేడికొండ మోహన్‌రావు, బొడ్డపాటి వెంకట్, గుట్లపల్లి జనార్ధన్, కార్పొరేషన్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్త 'నాదెళ్ల' మృతి

'ఎన్.ఎస్.ఛారిటబుల్ ట్రస్ట్' ద్వారా సేవా కార్యక్రమాలు

నాదెళ్ల సుబ్రమణ్యం (ఫైల్)

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రముఖ వ్యాపారవేత్త, ఎన్.ఎస్. విద్యాసంస్థల అధినేత నాదెళ్ల సుబ్రమణ్యం(74) గురువారం ఉదయం 6 గంటల సమయంలో హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయనకు భార్య నాగవేణి, కుమారుడు నాదెళ్ల చంద్రమౌళి, కుమార్తెలు ప్రసన్న, సుభాషిణి, శాంతకుమారి ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నాదెళ్ల సుబ్రమణ్యం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించారు.

మార్కాపురం పట్టణ ప్రముఖుల్లో నాదెళ్ల సుబ్రమణ్యం ఒకరుగా నిలిచారు. తల్లిదండ్రులు నాదెళ్ల లక్ష్మినారాయణ, నారాయణమ్మల స్వగ్రామం బేస్తవారిపేట. వ్యాపార నిమిత్తం నాదెళ్ల సుబ్రమణ్యం మార్కాపురం గతంలో రావడం జరిగింది. తొలుత మార్కాపురం డివిజన్‌లోని ఆరు మండలాలకు కిరోసిన్ డీలర్‌గా వ్యవహరించారు. ఆ తరువాత ఐఓసి డీలరుగా వ్యాపారంలో మరో మెట్టు ఎక్కారు. వాప్యార రంగంలో అంచెలంచెలుగా ఎదిగారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలోనూ రాణించారు. ఆ తరువాత ఎన్.ఎస్. విద్యా సంస్థలు స్థాపించారు. మార్కాపురం సమీపంలోని పెద్దారవీడు మండల పరిధిలో గల దేవరాజుగట్టు వద్ద ఎన్.ఎస్.వ్యవసాయ కళాశాలను స్థాపించారు. ఎన్.ఎస్.ఉద్యాన కళాశాల, ఎన్.ఎస్. న్యాయ కళాశాలను స్థాపించారు. ఇటీవలే ఎన్.ఎస్. బి.ఫార్మశీ కళాశాల కూడా మంజూరైంది. హోమియో కళాశాలను కూడా తీసుకురావాలని ఆయన తపన పడ్డారు. ఆ కల నెరవేరకుండా పోయింది. కొణిజేటి రోశయ్య ఎంపిగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా పనిచేసినా..... నాదెళ్ల సుబ్రమణ్యంతో ఎనలేని బంధం కొనసాగింది. ఐఎఎస్, ఐపిఎస్ స్థాయిలో ఎందరో ఉన్నతాధికారులతో ఆయనకు పరిచయాలున్నాయి. నాదెళ్ల వ్యాపార సామ్రాజ్యంలో, ఎన్.ఎస్. విద్యా సంస్థల్లో సుమారు 350 కుటుంబాలకు ఉపాధి లభించింది.

సమాజ సేవలో 'ఎన్.ఎస్.ఛారిటబుల్ ట్రస్ట్'

ఒకప్పుడు నాదెళ్లది సాధారణ కుటుంబమే. వ్యాపార రంగంలో, విద్యా రంగంలో అడుగు పెట్టిన తరువాత ఉన్నత స్థాయికి ఎదిగారు. సాధారణ కుటుంబంలో పడిన కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఇతరులు పడకూడదనే ఆలోచన నాదెళ్లకు కలిగింది. కొందరినైనా ఆదుకోవాలనే ఆలోచనతో ఎన్.ఎస్.ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపించారు. ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం అందించారు. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వివాహాలకు ఆర్థిక సాయం చేశారు. ఆడ బిడ్డల పెళ్లిళ్లకు బంగారు మంగళ సూత్రాలు అందించారు. నాగరికతకు దూరంగా ఉన్న చెంచు గిరిజనులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. మార్కాపురం పట్టణంలో ట్రస్ట్ ద్వారా ట్యాంకర్లతో ఉచిత నీటి సరఫరా కొనసాగించారు. ఆయన సేవా మార్గాన్ని కుమారుడు నాదెళ్ల చంద్రమౌళి కొనసాగించేలా పురమాయించారు. ప్రస్తుతం వ్యాపారాలు, విద్యా సంస్థల నిర్వహణ బాధ్యతలను చంద్రమౌళి నిర్వర్తిస్తున్నారు. నాదెళ్ల సుబ్రమణ్యం మృతి చెందారని తెలుసుకున్న ఎందరో దిగ్భ్రాంతికి గురయ్యారు.

శనివారం అంత్యక్రియలు

నాదెళ్ల సుబ్రమణ్యం భౌతికకాయాన్ని హైదరాబాద్ నుండిప్రత్యేక అంబులెన్స్‌లో మార్కాపురం తీసుకురానున్నారు. శుక్రవారం ఉదయానికి చేర్చనున్నారు. నాదెళ్ల కుమార్తెలు, అల్లుళ్లు ఇతర దేశాల్లో ఉన్నందున శనివారం నాడు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వరి రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

వరిలో ఉల్లికోడు నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు, చీరాల వ్యవసాయ సబ్ డివిజన్లో వరి సాగు చేసిన రైతులు ఉల్లికోడు నివారణకు చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు అచ్యుత రామరాజు, కామాక్షి సూచించారు. మండలంలోని చెరుకూరులో ఆత్మ ఆధ్వర్యంలో వరి సాగు చేసిన రైతులతో ముఖాముఖి నిర్వహించారు. పురుగు సోకిన పైరు అంకురం ఉల్లికాడ వలె తయారవుతుందని తెలిపారు. లేత ఆకుపచ్చ పొడవాటి గొట్టంలా మార్పు చెందుతూ బయటికి వస్తుందని తెలిపారు. దుబ్బులో కొన్ని పిలకలు ఉల్లికాడ గొట్టల వలె మార్పు చెందుతాయని చెప్పారు. ఇలాంటి దుబ్బులకు కంకులు రావని. ఉల్లికోడు నివారణకు వరి నాటిన పది నుంచి 30 రోజుల్లోపు కార్బోఫిరాన్ 3గ్రాములు, గుళికలు 10 కిలోల చొప్పున లేదా ఫిబ్రోనిల్ గుళికలు (0.3డి) ఎకరానికి 10 కేజీలు చొప్పున చల్లుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎడిఎ ప్రవీణ, ఎఒ భాస్కరరావు పాల్గొన్నారు.

నేడు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - బాపట్ల

బాలల దినోత్సవం సందర్భంగా హై స్కూల్ విద్యార్థులకు ఈనెల 14న చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ దొప్పలపూడి మల్లికార్జునరావు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కె నాగేశ్వరరావు గురువారం తెలిపారు. పట్టణంలో మూడు ప్రాంతాల ప్రభుత్వ వసతి గృహాల్లో నిర్వహించే పోటీల్లో విజేతలకు ఈనెల 16న సాయి ప్యాలెస్ ఎదురు గల ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతలుతోపాటు పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తారని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అందరు బహుమతి ప్రధానోత్సవంకు హాజరు కావాలని కోరారు.

పోలీసుస్టేషన్లో ఎస్పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - ముండ్లమూరు

స్థానిక పోలీసు స్టేషన్‌ను ఎస్పీ హర్షవర్ధన్ రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగు కేసులపై దృష్టి సారించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. సిబ్బంది విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఎలాంటి ఫిర్యాదులు అందిన చర్యలు తప్పవని అన్నారు. నేరాలు, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, సిఐ వై రామారావు, ఎస్ఐ కమలాకర్ పాల్గొన్నారు.

మంత్రి చొరవతో బాగైన రహదారి

రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి - అద్దంకి

మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలోని మోదేపల్లి, పెరాయపాలెం గ్రామాల మధ్య రహదారులు, వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని గమనించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయించారు. సంబంధిత శాఖాధికారులు అత్యవసర చర్యలు చేపట్టి రహదారి రవాణా సౌకర్యం పునరుద్ధరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలే తెలుగుదేశం బలం

స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా కృషి: ఎంఎల్ఏ ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశంలో సముచిత స్థానం, గౌరవం లభిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవం వేడుకగా గురువారం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి జెండాను ఎమ్మెల్యే ఏలూరి ఆవిష్కరించారు. తెలుగుదేశం అధికారంలోకి రావడానికి క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయిలో రూపొందించిన వ్యవస్థ కీలక పాత్ర పోషించిందని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా చేరాయని అన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త కృషి చేశారని అన్నారు. వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్నీ ప్రతి కార్యకర్త తిప్పి కొట్టాలని అన్నారు. ప్రజలకు నిజమైన అభివృద్ధి, ప్రగతిని అందించాలని అన్నారు.

స్థానిక ఎన్నికల్లో విజయం లక్ష్యం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో టిడిపి అభ్యర్థులు విజయం సాధించేలా కలసికట్టుగా కృషి చేయాలని అన్నారు. స్థానిక ఎన్నికల ఫలితమే పార్టీ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. పార్టీ కష్ట కాలంలో అహర్నిశలు కృషిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ,

మాట్లాడుతున్న ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు

పిఎసిఎస్, సాగునీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ, దేవాలయాల కమిటీలు, రాష్ట్ర కార్పొరేషన్ పదవుల్లో నియమించినట్లు చెప్పారు.

రూ.కోట్లలో అభివృద్ధి

నియోజకవర్గంలో రూ.80 కోట్లతో సిసి రోడ్లు, రూ.8 కోట్లతో గోకులాలు, రూ.60 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు, రూ.16 కోట్లతో పిఐయూ రోడ్లు, 1170 మందికి రూ.10 కోట్ల సీఎం సహాయనిది, రూ.3 కోట్లతో కెడబ్ల్యూడి అభివృద్ధి, రూ.1.50కోట్లతో ఎన్ఎస్పీ కాలువలు, రూ.3.50 కోట్లతో డ్రైనేజీలు అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు తిరుమల శెట్టి శ్రీహరి, షేక్ శంషుద్దీన్, కోడూరి శేష బ్రహ్మాచారి, కారుమంచి కృష్ణ, హుస్సేన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు, టిడిపి మండల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నాయుడు హనుమంతరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, షేక్ సంసుద్దీన్, తిరుమలశెట్టి శ్రీహరి పాల్గొన్నారు.

గ్రంథాలయ వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

జాతీయ గ్రంథాలయ 58వ వారోత్సవాల సందర్భంగా స్థానిక బంగాళా రోడ్డులోని గ్రంథాలయం దగ్గర నవంబర్ 14 నుండి 20 వరకు జరిగే కార్యక్రమాల గోడపత్రికలు గురువారం ఆవిష్కరించారు. గ్రంథాలయ అధికారిని సిహెచ్‌విఎల్ వసుంధరా దేవి మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే వారోత్సవాల్లో విద్యార్థినీ, విద్యార్థులు, పుస్తక పఠన అభిమానులు భాగస్వాములు కావాలని కోరారు. విధ్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ పట్టణంలో 70ఏళ్ల క్రిందట గ్రంథాలయం ప్రారంభించారని అన్నారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. ఇప్పటికైనా త్వరిత గతిన నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎపి, తెలంగాణలో మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ అన్నింటికి అతీతంగా పుస్తక పఠన ప్రియులు, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే జ్ఞాన మందిరం గ్రంథాలయం అని



గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

అన్నారు. గాడేపల్లి దివాకర్ దత్తు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సెల్ఫోన్లకు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. నూతన గ్రంథాలయంకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో 10 సెంట్లు మంజూరైందని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డు లైబ్రేరియన్ సిహెచ్ సుగుణరావు, రోటరీ సెక్రటరీ అలహరి హరిబాబు, తాళ్లూరి బాబురావు, శశి బాబు, ఆంటోనీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల, ముప్పవరం పిఎస్ఎన్ సిసి ఉన్నత పాఠశాలను ప్రభుత్వ పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్ గురువారం పరిశీలించారు. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. 10వ తరగతి చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి ఈ ఏడాది ఉత్తీర్ణులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులు ఏ పాఠశాలలో కూడా ఫెయిల్ కాకూడదని అన్నారు. 100 రోజుల పరీక్షల ప్రణాళిక రెండు రోజుల్లో రాబోతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రతి పాఠశాలలో స్టడీ అవర్స్ జరగాలని అన్నారు. 10వ తరగతి చదివే ప్రతి విద్యార్థికి అపార్ట్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ నెంబర్ లేకపోతే విద్యార్థి భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని చెప్పారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని కోరారు. సి, డి గ్రేడ్ల విద్యార్థుల

పాఠశాలను పరిశీలిస్తున్న ఎసి శివకుమార్

పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని చదివించి ఎ, బి గ్రేడ్లలో కలిసే విధంగా కృషి చేయాలని కోరారు. గతేడాది పంగులూరు హైస్కూల్లో పరీక్షలు రాసిన విద్యార్థులు ఎంతమంది ఫెయిల్ అయ్యారని ఉపాధ్యాయులను అడిగారు. 24 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని తెలిపారు. 10వ తరగతి ఫెయిలైన విద్యార్థులను ఓపెన్ టెన్త్ రాసుకునే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ2 గూగుల్ వీరాంజనేయులు, పంగులూరు, ముప్పవరం పాఠశాలల హెచ్ఎంలు సోమేపల్లి శ్రీనివాసరావు, పి ప్రసాదు ఉన్నారు.

కబడ్డీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రస్థాయి అండర్ 16 సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలు కడప జిల్లా పులివెందులలో ఈనెల 7, 8, 9 తేదీల్లో జరిగినట్లు రామకృష్ణ స్కూల్ పడి తెలిపారు. కబడ్డీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో మొదటి స్థానం సాధించి డివిజన్ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. డివిజన్ స్థాయిలోనూ మొదటి స్థానం, జిల్లా స్థాయిలో మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, కలెక్టర్ వినోద్ కుమార్ ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుర్ర అవర్ణ, ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా ఆట, పాటల్లో కూడా ప్రావీణ్యాన్ని కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు అని రంగాల్లో రాణిస్తేనే అది సంపూర్ణ విద్య అవుతుందని తెలిపారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఎల్ఏ నరేంద్రవర్మ

జెసిబితో పూడిక తీస్తున్న దృశ్యం

మేజర్ కాలువలకు మహర్దశ

ప్రజాశక్తి - బల్లికురవ

అద్దంకి బ్రాంచి కెనాల్ పరిధిలోని ముక్తేశ్వరం మేజర్ కాలువలో చిల్ల చెట్ల తొలగింపు పనులు గురువారం చేపట్టారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో రైతులకు సకాలంలో నీళ్ల అందించేందుకు, చివరి భూముల వరకు నీరు వెళ్లాలంటే కాలువలు కూడిక తీయాలని అధికారులను ఆదేశించడంతో పనులకు శ్రీకారం చుట్టారు. అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలోని మేజర్ కాలువలు అన్నింటిలో పూడికతీత పూర్తి చేయాలని అధికారులని మంత్రి అధికారులను ఆదేశించారు. రాత్రి వేళల్లో కూడా పూడికతీత పనులు కొనసాగడంతో ఈ మేజర్ పరిధిలోని సూర్యపల్లి, రామాంజనేయ పురం, చెన్నుపల్లి గ్రామాల్లోని 3వేల ఎకరాలకు శాశ్వతంగా నీటి ఎద్దడి తీరనుంది. సాగర్ కాలువల పరిధిలోని రైతులు మంత్రి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

ఎపిటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - నగరం

ఎపిటిఎఫ్ మండల సర్వసభ్య సమావేశం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో పి లక్ష్మీనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్య దర్శి పిడి సోషలిజం మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహిస్తున్న పరీక్షా విధానంలో అసెస్మెంట్ బుక్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన అధ్యక్షులుగా పి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పి శేషుబాబు, పి సుందరరామయ్య, పి అశోక్ బాబు, వై రజ ని, ఎం వీరరా ఘువయ్య, ఎ అరుణ, కెబి శ్రీనివాసరావు, కె వీర్రాజు, వైవి శివరావు, సిహెచ్ రాధా కృష్ణమూర్తి, ఎం రాంప్రసాద్, కె వనజ, ఎఎల్ విఠలరావు, ఎం శ్రీధర్, బి రాజా రమేష్, జి సాంబశివరావు, కె కోటేశ్వరరావు, ఎ శివ పార్వతి, ఆర్ కృష్ణారావు, పి రామారావు, డి మాధవి, షేక్ జాన్ బి, కె రజినీలత, పి ప్రభావతి, హోల్టి కమిటీ సభ్యులుగా కె నాగ మునీశ్వరరావు, కెవి రమణమూర్తి, ఆర్ఆర్ త్రివిక్ర మరావు, కె సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నుకైన్నట్లు వై చెన్నకేశవులు ప్రకటించారు. తేలప్రోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిక్కీల పంపిణీలో పొరపాట్లు లేవు

- గడువు దాటినవని కాంట్రాక్టర్ పడేశారు
- రోడ్డు మార్జిన్‌లో పడేసిన ఆహార పదార్థాలు
- విచారించిన ఐసిడిఎస్, విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

విద్యా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలకు సంబంధించిన చిక్కీలు, బాల సంజీవి రాగిపిండి, అటుకులు విద్యార్థులతో పాటు అంగన్వాడీలకు సంబంధించినవి ఉన్నాయని స్త్రీ శిశు సంక్షేమ అధికారి రాధామాధవి తెలిపారు. కడవకుదురు రోడ్డు మార్జిన్‌లో పడేసిన చిక్కీలు, బాల సంజీవి అటుకుల ప్యాకెట్లకు సంబంధించి విచారణకు ఆమె ఇంకొల్లు వచ్చారు. మండలంలోని తాటిపర్తివారిపాలెంలో ఈ సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు సంబంధించిన నిల్వ గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో తహశీల్దారు విఎస్‌వి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సిడిపిఓ సులోచన రాణి ఉన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ శివారెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవి ఇండెంటు ప్రకారం స్కూల్ విద్యార్థులు, అంగన్వాడీలకు సరఫరా చేయగా మిగిలినవని తెలిపారు. ఎందుకు ఉన్నాచని వివరణ కోరారు. ప్యాకెట్లు సరఫరా చేసేటప్పుడు దెబ్బతింటాయని, అందుకోసం వాటికి ప్రత్యామ్నాయంగా ఇవ్వటానికి అదనంగా ప్రతినెలా కొన్ని బ్యాగుల చిక్కీలు అదనంగా తీసుకొని వస్తుంటానని చెప్పాడు. ప్రభుత్వానికి వివిధ సంక్షేమ శాఖలకు

కాంట్రాక్టర్ గోడౌను తనిఖీ చేస్తున్న అధికారులు.

సంబంధించినవి మిగిలిన కూడా నిర్లక్ష్యంగా అలా రోడ్డు సైడు పడవేయటం ఏమిటని నిలదీశారు. ప్రతినెల మిగిలినవి గోడౌన్‌లోనే ఉంచి వాటిని పంపిణీ అయిన తర్వాత నాలుగు నెలలకు ఒకసారి బయటపడేస్తూ ఉంటానని తెలిపారు. తనిఖీ అనంతరం తహశీల్దారు కార్యాలయానికి పీడీ తోపాటు అధికారులు చేరుకొని విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పిడి రాధా మాధవి మాట్లాడుతూ ఐసిడిఎస్, విద్యాశాఖలో గాని పంపిణీలో ఎలాంటి అవకతవకలు, నిర్లక్ష్యం జరగలేదని తెలిపారు. కాంట్రాక్టర్ అదనంగా తెచ్చుకున్నవి గడువు దాటడంతో రోడ్డు సైడులో పారవేయటం వలన అందరికీ అనుమానాలు వచ్చి సమస్య ఏర్పడిందని అన్నారు. ప్రతినెలా ఇకనుంచి ఐసిడిఎస్ సిడిపిఓ తోపాటు సూపర్వైజర్లు పర్యవేక్షిస్తుంటారని అన్నారు. ఐసిడిఎస్‌కు సంబంధించిన కోడిగుడ్లు, చిక్కీలు, అటుకులు, రాగిపిండి తదితర పదార్థాలు నిల్వ ఉంచే గోడౌను పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. ఇలాంటి సమస్యలు ఏర్పడకుండా తాను ఆకస్మిక తనిఖీలు చేస్తుంటానని తెలిపారు. కడవకుదురు రోడ్డులో బుధవారం వేకున్జాము వరకు రోడ్డు సైడులో పడేసిన నిల్వలు గురువారం ఉదయాన్నే పంచాయతీ కార్మికులు తొలగించారు. రోడ్డుపై చికీలు పడవేసిన రోజు నుంచి గురువారం వరకు జరిగిన పరిణామాలు సంఘటనలు ఐసిడిఎస్, విద్యాశాఖ పంచాయితీ వద్ద రాతపూర్వకంగా వివరాలు సేకరించారు. ఈ వివరాలను ఉన్నత అధికారులకు పంపించినట్లు తెలిపారు. సరఫరా చేసే కాంట్రాక్టర్ అంత అదనంగా సరుకు ఎందుకు చేస్తున్నాడని, తెచ్చిన సరుకు వృధాగా ఎందుకు పడవేస్తున్నాడని అతనికి ఎలా గిట్టుబాటు అవుతుందని విలేకర్లు ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి కాంట్రాక్టర్ శివారెడ్డి తాను ప్రతి నెల తానే డబ్బులు అదనంగా చెల్లించి డ్యామేజీలు ఉంటాయని అదనంగా తీసుకువస్తున్నానని తెలిపారు. అదనంగా తెచ్చిన సరుకు పంపిణీ పూర్తయిన తరువాత నిల్వచేసి తనకు సమయం కుదిరినప్పుడు ఆటోలో రోడ్డు మార్జిన్లలో వేస్తున్నట్లు తెలిపారు. కొంతకాలం నుంచి అక్కడే వేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు, ఎంఇఒ ఎ శ్రీనివాసబాబు, సూపర్వైజర్లు లీలావతి, వాణి పాల్గొన్నారు.

పెదలంకలో 15న రైతు శిక్షణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెద్దలంకలో ఈ నెల 15న భారత ప్రభుత్వ సంస్థ మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్తంగా రైతు శిక్షణ నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రాంతీయ మేనేజరు ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికత, నేల ఆరోగ్యం, ఎరువుల సమర్థ వినియోగం, పంట ఉత్పాదకత పెంపు, స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు వివరణాత్మకంగా అవగాహన కల్పిస్తారని అన్నారు. రైతులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నూతన పద్ధతులు అమలు చేసి లాభాలు పొందాలని సూచించారు.

వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - యద్దనపూడి

రికార్డులు చూస్తున్న పద్మావతి

మండలంలోని పూనూరు, అనంతరం గ్రామాల్లోని ఆయుర్వేద, హెూమియో ప్రభుత్వ వైద్యశాలను ఉప సంచాలకులు డాక్టర్ పద్మావతి గురువారం ఆకస్మిత తనిఖీ చేశారు. వైద్యశాల రికార్డులు పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. మోంథా తుఫాన్ వచ్చి పోయిన తర్వాత గ్రామాల్లో నీరు నిలవ ఉండటంతో వ్యాధుల గురించి, పరిసరాల పరిశుభ్రత లేకపోతే వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అనంతవరం, పూనూరు ఆయుర్వేద వైద్యశాలల అధికారులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ అంజమ్మ పాల్గొన్నారు.

పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రజలు పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. సోమరాజుపల్లి గ్రామ పంచాయతీని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. క్లాపు మిత్రాలతో పాటు సిఆర్‌పి బృందం ద్వారా ప్రజలకు పారిశుధ్యంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకొనే బాధ్యత ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమణి, డిప్యూటీ ఎంపిడిఒ రమేష్, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, పంచాయతీ కార్యదర్శి ఎల్.శ్రీనివాసరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు శీలం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

త్రిచక్ర వాహనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - బాపట్ల

కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు మోటారు అమర్చిన త్రిచక్ర వాహనాలు మంజూరు చేయనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ సువార్త గురువారం తెలిపారు. అర్హులైన శారీరిక దివ్యాంగులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 25 లోపు ధరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ ఏడాది నవంబరు 25 నాటికి 18 నుండి 45 ఏళ్ళు మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఒకటి రెండు శరీర దిగువ భాగాలు (లోయర్ లింబ్స్) 70 శాతం, అంతకంటే అధిక శారీరిక వైకల్యం కలిగి ఉండాలని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షల కంటే మించకూడదని అన్నారు. చెల్లు బాటయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థల ద్వారా ఇప్పటి వరకు మోటారు అమర్చిన వాహనం తీసుకోని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. చేతి కర్రలు, కృత్రిమ అవయవాలతో నడవగలిగే వారు మాత్రమే అర్హులని అన్నారు. అభ్యర్థి రెగ్యులర్ గ్రాడ్యుయేషన్, పై స్థాయి చదువుతూ ఉండొచ్చని, స్వయం ఉపాధి, వ్యవసాయం, అనుబంధ రంగంలో కనిష్టంగా ఒక ఏడాది అనుభవం ఉండాలని అన్నారు. కనీసం 10వ తరగతి విద్యార్హత గల అభ్యర్థులు www.apdascac.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దివ్యంగుల ధ్రువీకరణ సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, 10వ తరగతి విద్యార్హత, కుల, తాజా ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, స్వయం ఉపాధి ధృవీకరణ, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, డిక్లరేషన్ ఫారం జత చేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం ప్రాథమిక పాఠశాల, యనమదల యుపి పాఠశాలను ఎంఇఒ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు బుధవారం తనిఖీ చేశారు. ఎస్‌ఎ1 పరీక్షలు జరుగుతున్న తీరు, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల స్థాయిలను పరిశీలించారు. గ్యాస్ స్టవ్‌ల పైనే వంట వండాలని, పరిశుభ్ర వాతావరణంలో వండి వడ్డించాలని అన్నారు. 10వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక కార్యచరణ తో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాలలకు అన్నటికీ సెమిష్టర్ 2 పాఠ్యపుస్తకాలు అందించనున్నట్లు చెప్పారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎంఇఒ సుబ్రమణ్యేశ్వరరావు

కార్యక్రమంలో హెచ్‌ఎంలు గుంటుపల్లి శ్రీనివాసరావు, రవి, పాలపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వధూవరులకు 'బూచేపల్లి' ఆశీర్వాదం

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్ బాబు సోదరుడు రెవరెండ్ తాతపూడి శామ్యూల్ గ్రేస్ కుమారుడు తాతపూడి శాంతి స్వరూప్,ప్రత్యూషల వివాహావేడుకలు ఒంగోలులోని ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్ బాబు, వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం, తాతపూడి శామ్ దిలీప్, పొదిలి ఆనంద్, భూతపాటి దేవయ్య, యెహోషువ, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తున్న బూచేపల్లి, దద్దాల నారాయణ యాదవ్

మాట్లాడుతున్న ప్రాజెక్టు మేనేజర్ ఎస్ లవన్న

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పొదుపు సంఘాలకు రుణాలు అందిస్తుందని, రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ప్రాజెక్టు మేనేజర్ ఎస్ లవన్న అన్నారు. స్థానిక ఐకెపి కార్యాలయంలో ఎపిఎం కడెం మధుసూదనరావు అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాలోని 10 మోడల్ మండలాలకు విజన్ బిల్డింగ్ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమైఖ్యలు బలోపేతం, గ్రామీణ అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని పెంపొందించడమే శిక్షణ లక్ష్యమని తెలిపారు. మూడు రోజుల పాటు జరుగుతున్న శిక్షణలో డిపిఎం ఐబి రమేష్, డిపిఎం ఫైనాన్స్ రవి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎపిఎంలు, సీసీలు, అకౌంటెంట్లు, చీరాల ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - బల్లికురవ

భార్యా, భర్తల నడుమ తరచు తలెత్తే అభిప్రాయ భేదాల వల్ల కలుగుతున్న ఘర్షణల కారణంగా మండలంలోని అంబడిపూడిలో కోవూరి సునీత ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఆమెను ముందుగా గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం అద్దంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుండి ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

కల్తీ చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - వేమూరు

శ్రీవారి పవిత్ర ప్రసాదం లడ్డులో 70 లక్షల కిలోల కల్తీ నెయ్యి కలిపిన జగన్ రెడ్డి, సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి సోమరవుతూ అనురాధ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిపొందిన టిటిడి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపి హిందూ భక్తులు మనోభావాలు దెబ్బ తీసిన కారణంగా అప్పటి సిఎం జగన్ డైరక్షన్‌లో టిటిడి బోర్డు చైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మరెడ్డిని ద్రోహులుగా ప్రకటించాలని కోరారు.

విఆర్ఎకు నివాళులర్పిస్తున్న తహశీల్దారు సింగారావు

విఆర్ఎ కోటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - పంగులూరు

అనారోగ్య కారణాలతో మండలంలోని చిన్న మల్లవరం విఆర్ఎ కొప్పోలు కోటేశ్వరరావు (60) బుధవారం రాత్రి ఆయన స్వగృహంలో మరణించారు. విఆర్ఎగా సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నాడు. సిఐటియు ఆధ్వర్యంలోని విఆర్ఎల సంఘానికి మండల అధ్యక్షునిగా, కార్యదర్శిగా గతంలో పనిచేశారు. విఆర్ఎల సమస్యల పరిష్కారం కోసం జరిగే అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉండటంతో కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమించి బుధవారం రాత్రి ఆయన మరణించారు. ఆయన మృతదేహాన్ని తహశీల్దారు పి సింగారావు, ఆర్ఐ శ్వేత, డిప్యూటీ తహశీల్దారు దేవతోటి అర్జున్, విఆర్ఒ బుల్లయ్య, తోటి విఆర్ఎలు సందర్శించి నివాళులర్పించారు. మృతుడు కోటేశ్వరరావుకు భార్య వెంకట శేషమ్మ, కుమారుడు శ్రీనివాసరావు, కుమార్తె నాగవల్లి ఉన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఉపాధ్యాయులు బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నిర్వహణ, పిల్లల క్రమశిక్షణపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.గురువారం పురపాలక సంఘం ఉన్నత పాఠశాల ఆవరణలో భవిత, ఆటిజం కేంద్రాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఆవరణలోని కొత్త, పాత భవనాలలోని తరగతి గదులను ఆయన పరిశీలించారు. నూతన భవనంలోని తరగతి గదుల వివరాలను, పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, విభాగాల వివరాల పై పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆయన ఆరా తీశారు. పాఠశాల ఆవరణ మొత్తం ఆయన కలియతిరిగారు. పురపాలక సంఘ ఉన్నత పాఠశాల పాత భవనంలో నిర్వహిస్తున్న తరగతుల విభాగాలను పూర్తిస్థాయిలో కొత్త భవనంలోనికి ఒక వారంలో మార్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాత భవనాన్ని ఖాళీ చేసిన అనంతరం బాగున్న తరగతి గదులలో మూడింటిని భవిత కేంద్రం కోసం, మరో మూడింటిని ఆటిజం కేంద్రం నిర్వహణ కోసం కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆటిజం కేంద్ర నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసే నిధులను పాఠశాలలో ఆటిజం కొరకు కేటాయించిన గదుల నవీకరణ, ఆటిజం పిల్లలకు కావలసిన పరికరాల కొనుగోలుకు వెచ్చించాలని ఆయన అధికారులకు సూచించారు. పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలోని ప్రతి తరగతి గదిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదుల నిర్వహణ, పిల్లల యొక్క ప్రవర్తన సరిగా లేదని వాటిపై దృష్టి సాధించి పిల్లల్లో క్రమశిక్షణ మెరుగుపరిచి వారి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అగ్రహారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను, విద్యార్థుల సంఖ్య, అధ్యాపకుల సంఖ్య పై ఆయన కళాశాల ప్రిన్సిపల్ ను ఆరా తీశారు. కళాశాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల ఆవరణలో గల డిప్యూటీ డిఇఓ కార్యాలయాన్ని బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల లోనికి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాపట్ల మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ఆ గదిని కళాశాల నిర్వహణకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. బాపట్ల వెస్ట్ లోని కొత్త కంకటపాలెం సమీపంలో గల సర్వే నెంబర్ 1341/3ఎ లోని రెండు ఎకరాల ఖాళీ స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆ సర్వే నంబర్ లో అసైన్ చేసిన ఒక ఎకరం స్థలంలో లబ్ధిదారులకు పిఓటి అందజేయాలని జిల్లా కలెక్టర్ మండల సర్వేయర్ కు సూచించారు.

కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి పురుషోత్తం, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి,బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగజ్యోతి, ఐ ఈ డి కోఆర్డినేటర్ జోత్స్న, ఎంఈఓలు పాల్గొన్నారు.

బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

క్లూస్ టీమ్ వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

నేర స్థలంలో సాక్ష్యాల సేకరణలో

క్లూస్ టీమ్‌కు ప్రాధాన్యత

ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నేర స్థలంలో సాక్ష్యాలను సేకరించడానికి క్లూస్ టీమ్ ఎంతో ప్రాధాన్యత కలిగిందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లాకు కేటాయించిన మూడు మారుతి ఎర్టిగా వాహనాలు, వాటిలో ఉన్న సాంకేతిక పరికరాలను ఎస్పీ బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో స్వయంగా పరిశీలించి అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ నేరస్థలంలోని భౌతిక సాక్ష్యాల సేకరణ ఆధారంగా ముద్దాయిలను గుర్తించడంలో, వారికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడంలో సాంకేతిక బందం పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ జిల్లాకు కేటాయించిన ఈ మూడు మారుతి ఎర్టిగా వాహనాలను, వాటిలో ఉన్న పరికరాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ వాహనాల ఆధారంగా సాంకేతిక బందం వేగంగా నేర స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ వాహనాల్లో రక్తపు నమూనాలను సేకరించడానికి, వేలు ముద్రలను తీయడానికి, నేర స్థలాన్ని భద్రపరచడానికి, సేకరించిన సాక్ష్యాలను పరిరక్షించడానికి, ఫోటోలు తీయడానికి, డ్రాయింగ్ వేయడానికి ఉపయోగపడే పరికరాలతో పాటు ఇతర అనేక రకాల పరికరాలున్నాయన్నారు. ఇవి జిల్లాకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఎస్పీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్.మౌలుద్దీన్, క్లూస్ టీమ్ ఎస్ఐ వెంకటేశ్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు నర్తన ఎంపిక

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భూమి నర్తన

జాతీయ స్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీలకు ఒంగోలుకు చెందిన ఎద్దు భూమి నర్తన ఎంపిక య్యారు. ఇటీవల రాజమహేంద్రవరం లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీల ఫాయిల్ విభాగంలో ఎద్దు భూమి నర్తన ప్రతిభ కనపర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. న్యూఢిల్లీ ఇందిరా గాంధీ స్టేడియం కాంప్లెక్స్‌లోని కెడి జాదవ్ రెజ్లింగ్ హాలులో ఈనెల 14 నుంచి 19 వరకు జరిగే 36వ సీనియర్ ఫెన్సింగ్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో భూమి నర్తన పాల్గొననుంది. జాతీయ పోటీలకు ఎంపికైన భూమినర్తనను ప్రకాశం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గునుకుల నవీన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కరరావు, జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఛైర్మన్ మనోహర్ అభినందించారు.

వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని మనందరం జిల్లా, దేశం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఐక్యతా ర్యాలీ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముక్కలు ముక్కలుగా ఉన్న మన దేశాన్ని ఒకటిగా చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మనందరికీ తెలుసునని, దేశాన్ని వివిధ విధాలుగా పరిపాలన లో ఉన్నటువంటి అన్నింటినీ తీసుకొని భారతదేశాన్ని చేయడం జరిగిందని తెలిపారు. భారతదేశం ఇప్పటికే ప్రగతి పథంలో ఉన్నదని ఆ ప్రగతిని మనందరం ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ర్యాలీలో ఎమ్మెల్సీ పోతుల సునీత, ఉప సంచాలకులు కిరణ్మయి, డిఈఓ పురుషోత్తం, డిఎస్‌డి ఓ.శ్రీనివాస్‌రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డిఎస్‌పిలు, అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల

ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి..

- పిపిపి విధానం ప్రజా విద్యావ్యవస్థపై దాడి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో విద్యార్థి సంఘాల ఆగ్రహం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నాయకులు తీవ్రంగా ఖండించారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ప్రజా వైద్య విద్యను వ్యాపారానికి అప్పగించే కుట్రను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలకు పునాదులు వేశారన్నారు. వాటిలో ఐదు మాత్రమే పూర్తిచేసి మిగిలిన కళాశాలలను పూర్తి చేయకముందే అధికారం కోల్పోయిందన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం జి.ఓ. నంబర్లు 107, 108 ద్వారా పిపిపి విధానంలో ప్రభుత్వ నిధులతో నిర్మించి 33 సంవత్సరాల పాటు ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇవ్వాలని చూస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ చేతుల్లోకి బదిలీ చేసే కుట్ర మాత్రమే అని విమర్శించారు. వెంటనే పిపిపి విధానాన్ని ఉపసంహరించుకోవాలని, లేని పక్షాన విద్యార్థి ఉద్యమాలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు.

పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల్లో ఐదు మాత్రమే పూర్తిచేసిన గత ప్రభుత్వానికి బదులుగా ఈ ప్రభుత్వం 10 కొత్త మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుందని ఆరోపించారు. మెడికల్ కాలేజీలు లీజుకు ఇవ్వడం వల్ల స్థానిక పేద విద్యార్థులు, కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. వైద్య విద్య, వైద్య సేవలు ప్రైవేటు వ్యక్తుల నియంత్రణలోకి వెళ్తాయని, ఇది ప్రజా ఆరోగ్య హక్కుపై నేరుగా దాడి అని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

న్యూస్ పేపర్లతో చేసిన డ్రెస్‌తో విద్యార్థిని

కవర్లతో చేసిన డ్రెస్‌తో విద్యార్థిని

ఆకట్టుకున్న ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

బాలల దినోత్సవం సందర్భంగా రాయల్ విద్యాసంస్థల్లో గురువారం నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్స్‌కు విశేషమైన స్పందన లభించింది. న్యూస్ పేపర్, పాలిథిన్ కవర్స్‌తో చేసిన డ్రెస్‌లను చిన్నారులు ప్రదర్శించడం పలువురిని ఆకట్టుకుంది. కరస్పాండెంట్ రవీంద్రబాబు విద్యార్థులను అభినందించారు.

- ప్రజాశక్తి, మార్టూరు రూరల్